

'కృష్ణా!'

'అన్నయ్యా! ఆ క్షణంలో అన్నయ్యను అక్కడ చూడడంతో నా మనసు ఊయల లూగింది

వరండాలో వాలుకుర్చీలో కూర్చున్న వాడు లేచి నన్ను కౌగలించుకొన్నాడు అన్నయ్య — నేను గుమ్మంలోకి అడుగు పెట్టడంతోనే

'ఏరా ఇదేనా రావడం?' వాడు అడిగిన దానికి 'ఊఁ' అని 'మరి నీవు ఎప్పుడు వచ్చావురా' అని అడిగాను

'రెండురోజులైంది' అని 'ఇందూ' ఎవరొచ్చారోచూడు .. చెల్లెలిని పిలిచాడు అన్నయ్య

చేతులు తుడుచుకొంటూ వస్తూనే అంది ఇందిర. 'చిన్నన్నయ్యా వచ్చావా... వంటింటివద్ద కాకి అరవడంతో 'ఎవరో వస్తారనే అనుకొంటున్నాను నీవు వచ్చావు'

ఇందిర మళ్లీ అంది. నేనేదో చెప్ప బోయేంతలో,

'పెద్దన్నయ్యా ఒక్కడే వచ్చాడు నువ్వూ ఒక్కడివే వచ్చావు ... ఏమిటో ఈ మగాళ్ళు' ఇందిరమాటల్లో నిష్ఠూరం

'వదినను ఎందుకు తీసుకురాలేదు అన్నయ్యా' అడిగింది.

'ఓ అదా ఏంలేదు' నవ్వాను.

'సుమిత్ర వాళ్లన్నయ్య ఇంటికి వెళ్లిం దేమో.' అన్నయ్య అందుకొన్నాడు నవ్వుతూ.

'ఎంతైనా మీరు మగవాళ్లులెండి ఎన్నైనా చెపుతారు.' మగవాళ్ల మనస్తత్వాన్ని ఇందిర ఎత్తి చూపుతుంది.

ఇకఅసలు విషయం దాచడం అనవసరం అనిపించింది

'ఇందూ! మీ సుమిత్ర వదిన అంటుం టుంది — ఇక్కడికివచ్చి చాలా రోజులైం దని ఇక్కడికి రావాలని ... కాని నేను ఆఫీసుపనిమీద మద్రాసువెళ్లి వస్తున్నాను. అందుకే వదినను తీసుకురావడం పడలేదు. పిల్లలూ అత్తయ్యను కలవరిస్తున్నా రనుకో.'

'ఆ సంగతి ముందే ఏడ్వరాదూ..' నవ్వు దాచుకొంది ఇందిర

'అన్నాలు తిందురుగాని పిద్దంకండి' అని లోపలికివెళ్లి పోబోయి వెనక్కు తిరి అంది 'పిల్లలు వచ్చేవేళ అయింది. ఈరోజు వాళ్లకెంతో సంబరం చిన్న మామయ్యతో కలిసి తింటామని.'

ఇందిర లోపలికి వెళ్ళిపోయాక అన్నయ్య వంక చూశాను ... కాని, వాడు ఇందిర వెళ్ళినదిక్కే చూస్తున్నాడు.

పన్నెండు గంటలు కొట్టేటపట్పికి పిల్లలు వచ్చారు.

'చిన్నమామయ్య వచ్చాడు ... బలే బలే' అనుకొంటూ ఇంట్లోకి అడుగు పెట్టారు...ఇద్దరన్నచేతులు పట్టుకొని వచ్చిన విజయ వాళ్ళచేతులు విడిచి గబగబా నాఒళ్ళో చేరింది... 'బొమ్మలు తెచ్చావా' అంటూ.

'ఈసారి తేలేదువిజ్జీ' అబద్ధమాడాను దాన్ని ముద్దుపెట్టుకొంటూ. 'ఎందుకు తెలేదు...'బుంగమూతి పెట్టింది ఎనిమిది ఏళ్ళవిజయ. 'విజ్జీ! నువ్వు బాగా చదువుకొంటున్నావా మరి?'

'చూడు! ఎన్ని పుస్తకాలో' అంటూ బ్యాగ్‌లోనుండి దాని నాలుగో తరగతి పుస్తకాలు అన్నీ తీసి పెట్టింది.

నాకు నవ్వు వచ్చింది.

'అన్నయ్యా! ఎన్నిపుస్తకాలుంటే అంత చదువని మన విజ్జి భావనలా ఉంది' అన్నాను;

అన్నయ్య సమాధానంగా నవ్వాడు.

'చిన్న మామయ్య' దగ్గరికి వచ్చాడు రాజు—పెద్దోడు.

'నీ పుస్తకాలు చూపిస్తావా ఏమిటి' అడిగాను.

'కాదు మామయ్యా! నాకు మొన్న పరీక్షలలో ఎన్నిమార్కులు వచ్చాయను కొన్నావు... చూడు' అంటూ తన ప్రోగ్రెస్‌కార్డు చూపించాడు.

రాజు ఏడవ తరగతి చదువుతున్నాడు.

'లెక్కల్లో వందకి వంద రావాలన్నావుగా...' అంటూ రెండవవాడు రాఘవ తన లెక్కల పేపరు చూపించాడు.

'చాల్లెండి మీ ప్రతాపాలూ మీరూను. భోజనాలకి కదలండి.' ఇందిర వచ్చిఅంది.

'చెప్పుకోనీ వాళ్ళను...' అన్నాడు అన్నయ్య.

'అవునుమరి... చిన్నమామయ్యతోకాక పోతే ఇంకెవరితో చెప్పుకొంటారు? ఏవేవో మంచి వస్తువులు అవీ ఇస్తాడని వాళ్ళఆశ...' అని ఇందిర లోపలికి వెళ్ళిపోయింది.

నేను తెచ్చిన వస్తువులు ఇస్తున్న వాడినల్లా వెనక్కు తిరిగి అన్నయ్యవైపు చూసాను...

అన్నయ్య కళ్ళల్లో ఓ క్రొత్తభావాన్ని చదువుకొన్నాను. ఇందిరమాటల్లో అర్థం విచిత్రంగా స్ఫురించింది నాకు — మొదటిసారిగా!

'ఈ చీర మద్రాసునుండి తీసుకు వచ్చాడు మా చిన్నన్నయ్య ... బాగుంది కదండీ.'

'మరి మీ పెద్దన్నయ్య ఏవీ తేలేదా?'

'తేకేమండీ ... తెచ్చాడు' చిన్నన్నయ్య తెచ్చేవాటిముందు అవి ఎంతండి? ... ఎంతైనా ఆ బందరునుండేగా...'

—ఇందిర పక్కింటి అవిడితో అంటున్న మాటలు వినిపించేటప్పటికి నిద్రమత్తుపోయింది ... 'ఇందిరేనా ఇలా మాట్లాడుతుంది?' అనిపించింది

అన్నయ్య ఇంకా పండుకొనే ఉన్నాడు.

'ఇంకా నయం, వాడు విన్నాడు కాదు' అనుకొన్నాను...

గడియారం మూడుకొట్టింది...

'చిన్న మామయ్యా!' అంటూ గదిలోకి వచ్చిన రాఘవ నేను లేచి ఉండటం చూచి, 'పెద్ద మామయ్యా! కాఫీవేళ అయింది... అమ్మ లెమ్మంటుంది' అని వెళ్ళిపోయాడు.

అన్నయ్య లేచి ఎటో చూస్తున్నాడు!

నాకు అర్థమైంది ... నేను అనుకొన్నట్టు వాడు నిద్రపోవడంలేదని. వాడి కళ్ళల్లోని భావాన్ని నేను ఎక్కడ చదువుకొంటానోనని ముఖాన్ని అటు త్రిప్పుకొన్నాడు! అన్నయ్య మారిపోయాడు! లేకపోతే నాలోకి ఎందుకు ధైర్యంగా చూడలేడూ!

ఇందిర మారిపోయింది!

విజయ 'ముఖాలు కడుక్కొన్నారా మామయ్యలూ...కాఫీ తెస్తున్నాను' అని వచ్చినట్లే వెళ్ళింది...

'అన్నయ్యా! కళ్యాణి బాగా చదువుతుందా' అన్నాను...మాటల్లోకి దింపాలని.

'నీ తెలివి తేటలేదానికీను...చదివినట్టే కనబడదు...కాని అందరూ మెచ్చుకొంటారు—దాని చదువుకు ... ' అన్నయ్య చెప్పుకుపోతున్నాడు. అలా చెప్తున్నపుడు వాడి కళ్ళల్లో వెలుగు నిండింది ... ఒక్కగా నొక్క కూతురు పైకి వస్తుందని.

'కృష్ణా! సాయంత్రం బస్సుకి వెళ్ళిపోతున్నానురా...' ఉన్నట్టుండి అన్నాడు అన్నయ్య...

'ఇవ్వాళే?' —రెండు రోజులుంటానన్న వాడు అప్పటికప్పుడే ప్రయాణమవుతున్నాడు! వాడి మనస్సు గాయపడినట్లు కనబడుతోంది!

'బందరు నేనూ వద్దామనుకొంటున్నాను...ఎల్లుండి వెళ్దాంరా' అన్నాను.

'లేదురా కృష్ణా! వెళ్ళాలి...' అని ఆగిపోయాడు.

నేను వాడి ముఖంలోకి చూస్తూ కూర్చున్నాను.

కొన్ని క్షణాల తరువాత అన్నాడు 'మీ వదినకు ఏమీ బాగోలేదు...'

'వదినకు ఒంట్లో బాగోలేదా, చెప్పావు కాదే? అయితే నేనూ వస్తాను ... ఇవ్వాళే వెళ్దాం...'

'ఎందుకురా ... నిన్నే గుడివాడ వెళ్ళి ఉంటుంది...' అన్నాడు అన్నయ్య.

'అక్కడకు నువ్వు వద్దురా' అన్న సూచన వాడి మాటల్లో ఉంది!

'ఇందిరా!...' పిలిచాను...

'విజయ ప్లేటులో కాఫీ ఫలహారాలు తెచ్చింది...వెనకే ఇందిర వచ్చింది.

'చూసావా, ఇందూ! అన్నయ్య సాయంత్రమే వెళ్ళిపోతాడట! మనం అందరం కలుసుకొని చాలా రోజులైంది ఇలా ఒక్కింట్లో. అప్పుడే వెళ్ళిపోతాడట...!' నేనింకా పూర్తిచేయలేదు.

'అన్నయ్యకు ఏం పని ఉందో ఏమో...' అని ఇందిర అనేటప్పటికి నేను ఇంకేం మాట్లాడలేక పోయాను!

* * *

అన్నయ్యను బస్సు ఎక్కించేటప్పటికి అయిదు గంటలైంది. వాడు ఎక్కిన బస్సు కదిలింది ... బస్సు వెళ్తుంటే రేగిన దుమ్ములో అది కనుమరుగై పోయే వరకు, అందులో ఉన్న అన్నయ్యని తలుచుకొంటూ నిలబడిపోయాను...

నా మనస్సుకెందుకో 'అన్నయ్య అకస్మాత్తుగా వెళ్ళిపోవడం' బాధ అనిపించింది... అంతటికి కారణం ఇందిరేనా?

కొండ మీద వెలిసిన కళ్యాణ దేవత కనకదుర్గమ్మ గుడి కనిపించింది. గుడిలో

గంటలు మ్రోగుతున్నాయి.

కొండ మీద దేవత—మానవులను మానవులుగా బ్రతకాలని దీవిస్తుంది! క్రింద గలగలా పారేటి కృష్ణవేణి!

దేవతను దర్శించి, కృష్ణమ్మ చల్లని ఒడిలో కాసేపు తల దాచుకొందామనిపించి కృష్ణ ఒడ్డువైపు నడిచాను.

కృష్ణ నిండుగా పారుతుంది...

గుడిలో గంటలు వినిపిస్తున్నాయి...

ఇసుక తిన్నెలలో ఎందరో మనుష్యులు!—పెద్దలమాటలు, పడుచువారి తీయని కబుర్లు, పిల్లల కేరింతలూ వింటున్నట్లు కృష్ణ అలలు లయబద్ధంగా శబ్దం చేస్తున్నాయి!

ఆ అలల శబ్దంలో చిన్ననాటి స్మృతులు!

ఇలాగే గలగలా పారేటి గోదావరి!

ఇందిర, అన్నయ్య, నేను ధవళేశ్వరం ఆనకట్ట మీద ఆడుకొనే వాళ్ళం ... ఇసుక తిన్నెలలో మట్టిగుడులు అవీ కట్టే వాళ్ళం...అవి అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధంతో కట్టే దేవాలయాలు అనే వాళ్ళు చాలామంది మా అన్యోన్యతను చూసి...గోదారమ్మ చిలికిన నీటి తుంపరలు మా మీద పన్నీటిజల్లు! రాళ్లను తాకుతూ వింత సంగీతాన్ని ఆలాపిస్తూ పారేటి గోదారమ్మని చూస్తూ కేరింతలు కొట్టే వాళ్ళం...

గ్రహణం

కాటన్ మహాశయుడు కట్టిన ఆనకట్టను చూపిస్తూ 'అన్నయ్యా! నీవు పెద్ద ఇంజనీరు కావాలి' అనేది ఇందిర... అన్నయ్యను ఉద్దేశించి

'మరి తమ్ముడో' అనేవాడు అన్నయ్య.

'నువ్వేమవుతే నేనూ అదేరా, అన్నయ్యా' అనేవాడిని.

'ఇందిరమ్మ ఏమవుతుంది?' నవ్వేవాడు అన్నయ్య.

'అబ్బో! మా అన్నయ్యలు గొప్పోళ్ళు అవుతే నాకు చాలదా, ఏమిటి?' నవ్వేది ఇందిర...

అమ్మ, నాన్నలు మా మాటలు వినే వాళ్ళు... 'అన్న చెల్లెల మధురానుబంధాన్ని నిర్మించుకొంటున్నారు...ఇలాగే చిరకాలం బ్రతకండి పిల్లలూ...' అనే వాళ్ళు...

ఆ ఏడాది ఎండలకు ఎండిపోయింది గోదావరి...దూరంగా సన్నగా పారుతోంది...

ఎండిపోయిన గోదావరి నిండుతనాన్ని ఎప్పుడు సంతరించుకొంటుందా అని ఎదురు చూసేవాళ్లం...వానలు కురవాలి... గోదావరి నవ్వాలి...మనుషులు బ్రతుకులు పండాలి!

ధవళేశ్వరం ఆనకట్ట మీద పరుగులు తీసిన రోజులు ఎన్నో గడిపోయాయి.



ఇసుక తిన్నెలలో దొర్లిన రోజులు ఇట్టే వెళ్ళిపోయాయి!

తెల్లని నల్లమబ్బులు కూడబలుక్కొంటున్న రోజులు! రేపో మాపో వాన కురవాలి... బీడువారిన నేలను తడుపుకొంటూ ఉరకలు వేస్తూ గోదారి పారుతుంది. అలల సంగీతం పైరువాళ్ళ పాటలలో కలిసిపోతుంది ... ఆ దృశ్యాలను, బడికి వెళ్ళుతున్నప్పుడు వచ్చేటప్పుడు చూడాలని మా ఆశ—ఎప్పటిలాగే!

మా ఇంటి ప్రక్కనే ఒక గుడి ఉంది...అది ఇంచుమించు చిన్న కొండ మీద ఉంది...గుడి ప్రాంగణంలో నుండి చూస్తే గోదావరి విశ్వరూపం కనబడుతుంది...

గుళ్ళోకెళ్ళి పూజారి పెట్టిన ప్రసాదం తిని గుడి ప్రాకారంలో కాసేపు ఆడుకొన్నాం ఆరోజు...

నెలవంకకు స్వాగతం పలికి, తను సెలవు తీసుకొన్నాడు సూర్యుడు.

ఆటల్లో మునిగిపోయిన వాళ్లం — చీకటి పడుతుందనగానే ఇంటికి బయలుదేరాం — కాగితాలతో ఏమేమి పడవలు చేయాలో అని మాట్లాడుకొంటూ...రేపు వర్షం వస్తుంది. పేపర్లో వేసారు...మా ఇంటి ముందు నుండే చిన్న పిల్లకాలవలా వర్షం నీరు ప్రవహిస్తుంది...దానికి గమ్యం గోదావరి. మా కాగితం పడవలు అసలు పడవల దగ్గరికి వెళ్లిపోతాయి... ఏమిటో అనుకొన్నాము.

ఇంటికి వచ్చేటప్పటికి అమ్మ ఏడుస్తూ కనిపించింది!

పడక కుర్చీలో పడుకొని పేపరు చదువుతూ ఉండవలసిన నాన్న అక్కడలేరు!

దేవుడి గదిలో వెలగవలసిన దీపం, హాలులో పడుకోబెట్టిన నాన్న తల దగ్గర ఉంది! అంటే నాన్న దేవుడి దగ్గరకు వెళ్లిపోయాడు!

ఆ ఏడు ఎండిన గోదావరి నిండింది. కాని, కాని, మా బ్రతుకుల నావ తల క్రిందులైంది!

అమ్మకు మిగిలింది మేము ముగ్గురం! కొన్ని రోజులు బ్రతకడానికి నాన్న పని చేసిన పేపరు మిల్లు నుండి వచ్చిన డబ్బు మిగిలింది. అంతకు మినహా మరేమీ వెనకలేదు! బంధువులున్నారు మాట వర

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
69 సంవత్సరములనుండి
ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేటు లిమిటెడ్
మదరాసు 17

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50.
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS
(WAT-7) Beat No. 13 Aligarh.

ఏజెంట్లు కావలెను


35% కమిషన్‌మీద ప్రఖ్యాత నేషనల్ డీలక్స్, ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరు విక్రయించుటకు ఏజెంట్లు కావలెను శాంపిలు ట్రాన్సిస్టర్‌కై నేడే వ్రాయండి.
ROMER AGENCIES,
P.O Box 1441, (ASVP-27)
Delhi—6.

భద్రతకు, రక్షణకు ఫోల్డింగ్ 50 షాట్ల పిస్టల్ లైసెన్సు అక్కర్లేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగాలనుండి రక్షించుకోండి. సిక్‌సిక్ ప్రయాణములు నాటకాలకు ఉపయోగకరమైనది

ఆటోమెటిక్ 50 షాట్లు ఏర్పాటుగలదు. తేలికైనది. నిప్పురవ్వలు మిమ్ము అపాయంనుండి రక్షిస్తుంది. జర్మన్ మోడల్ నెం. 99 50షాట్లతో ధర: రు. 15-50. వి.పి.పి. చార్జీలు రు2-50. తోలుకేస్ రు 3-50. అదనంషాట్సువందకి రు5. మిల్టరీజవాన్లకు, ఆఫీసరలకు ప్రత్యేక తగ్గింపు.
ATLAS CO: (-16)
P. O: Box 1329, Delhi-6

గ్రహణం

సకు. అంతే!

ఆర్థిక పరిస్థితి వలన నేనూ, ఇందిరా చదువు మానివేయవలసి వచ్చింది... పడవల రేవులో చిన్న పనికి కుదిరాను!

అప్పుడప్పుడూ ఏడ్చేవాడిని... 'అమ్మా నేనూ చదువుకొంటా'నని

'కృష్ణుడా! శ్రీనివాసు అన్నయ్య ఉద్యోగం చేసినప్పుడు మళ్ళీ బడికి వెళ్దువు గానిరా...' ఓదార్చేది అమ్మ

పడవల రేవుకు వెళ్ళినప్పుడు 'ఇక నేను చదువుకొంటానో, లేదో' అనిపించేది ... రాత్రుళ్ళప్పుడు రాలే కన్నీటి చుక్కలు గోదావరిలో కలిసిపోయేవి!

అన్నయ్య అంటుండేవాడు...'కృష్ణా! నేను ఇంజనీరు కాకపోయినా, నేను ఉద్యోగం చేసాక నువ్వు చదువుకొని కాటన్ దొరవు అవుదువుగాని' అని. ఆ వయస్సులోనే అన్నయ్యకు బ్రతుకు అర్థమైంది!

'మనిద్దరం అవుతే ఎంత బావుణ్ణురా' అనేవాడిని.

వాడు నవ్వేవాడు!

మా ఇద్దరి చేతులు పట్టుకుని గుడి మెట్లు ఎక్కే ఇందిర, ఆడిపాడే ఇందిర అమ్మకు తోడుగా ఉండేది!

నాన్న పోయిన రెండు సంవత్సరాలకే అన్నయ్య ఎస్. ఎస్. ఎల్. సి. పాసయ్యాడు. వాడికి వచ్చిన మార్కులు చూసి హెడ్‌మాష్టరు మురిసి పోయాడు.

కాని కాలం నవ్వదు!

ఫలితం అన్నయ్య చదువు అంతటితో ఆగిపోయింది. ఖాదీ సంస్థలో చిన్న ఉద్యోగం దొరికింది. అదే మా పాలిట అదృష్టం!

మళ్ళీ ఇందిరా, నేనూ స్కూలుకు వెళ్ళేవాళ్ళం.

మేము చదువుకొనే రోజులలోనే అమ్మ — తాను ఈ లోకంలో ఎక్కువ రోజులు ఉండనని అనుకున్నదేమో, మా ఇంటిలో దీపం వెలిగించేందుకు — అన్నయ్యకు పెళ్లి చేసేసింది.

అమ్మ నాన్న దగ్గరకు వెళ్ళిపోయాక మంచి వదినే మాకు పెద్ద ఆడదిక్కు!

రోజులు గడుస్తునే ఉన్నాయి...

అన్నయ్య బలమే మాకు ఆధారం! అందుకని ఇందిర చదువు స్కూలుఫైనల్ తోనే ఆగిపోయింది...ఓ మహనీయుని దయ వలన నేను ఇంజనీరునయ్యాను!

ఇందిరకు పెళ్లి అయ్యాక బెజవాడ వెళ్ళిపోయింది.

అన్నయ్యను బందరు వేసారు...

మంచి ఉద్యోగం వస్తే నేను హైదరాబాదు వెళ్ళిపోయాను.

నేనూ ఒకింటి వాడినయాను...ఎవరి సంసారాలు వాళ్ళకు ఏర్పడ్డాయి ... కాకపోతే మా సంసారాలు చూడడానికి అమ్మ, నాన్నలు లేరు. ఇందిరను చూడాలన్నప్పుడు వచ్చిపోతుండే వాడిని. అదీ అంతే.

కాని ఇలా అన్నయ్యను ఇందిర ఇంట్లో చూడడం చాలా రోజులకు ... ముగ్గురం కలవడం చాలా అరుదు వాడొచ్చినప్పుడు నాకు వీలుపడదు. నాకు వీలుపడినప్పుడు వాడికి శలవు దొరకదు...ఈరోజు కలవడంతో సంతోషిస్తుంటే వాడు వెళ్ళిపోయాడు, నేను వచ్చిన కొన్ని గంటలకు!

భుజంమీద ఎవరో చేయి వేసేటప్పటికి ఉలిక్కిపడ్డాను. కృష్ణ అలలు కళ్ల ముందు కదులుతున్నాయి. ఆ అలల ముందు బావ సారధి!

'కృష్ణా! ఏమిటీ పరధ్యాన్నం' అన్నాడు సారధి.

'బావా! నువ్వా! ఇక్కడికి ఎలా వచ్చావు? నేనిక్కడ ఉన్నానని నీ కెలా తెలిసింది?'

'ఇంటికి వెళ్ళగానే నీవు వచ్చావని ఇందిర చెప్పింది. సంధ్యవేళ కృష్ణ ఒడిలో కూర్చుని మనం ఎన్నిసార్లు కబుర్లు చెప్పుకోలేదూ. అందుకే యిక్కడికి వచ్చాను' అన్నాడు సారధి.

'అన్నయ్య నేను రాగానే వెళ్ళిపోయాడు...'

'శ్రీనివాసు వెళ్ళిపోయాడనేనా నీబాధ.'

'అవును సారధీ! అంతా అయోమయంగా ఉంది. ఇందిర మారిపోయింది. దాని ప్రవర్తన నాకేమిటో కొత్తగా కనిపిస్తుంది. లేకపోతే—ఎన్నాళ్ళకో ఒక్కచోట ముగ్గురం కలిసాం—ఎందుకు వెళిపోతాడు?'

'కృష్ణా! శ్రీనివాసు వెళ్లిపోవడమే మంచిదైంది...'

'సారథీ !'

'మనిద్దరి మధ్య వున్న చనువుతో చెప్తున్నాను కృష్ణా! నా భార్యమీద నేనే చెప్తున్నందుకు నీవు ఆశ్చర్యపోవద్దు...' బావ గొంతులో బాధ—ధ్వనించింది.

నేను అతని కళ్లల్లోకి చూస్తూ వుండిపోయాను...

..'ఇందిర డబ్బున్నవాళ్లనే గౌరవించడం నేర్చుకొంది. నువ్వు వచ్చేనంటే దానికెంతో సరదా. ఎందుకూ? దానికిష్టమైనవి, ఖరీదైనవి తెస్తావు. నీవు డబ్బున్నవాడవు...అదే మీ అన్నయ్యవస్తే ఏదో చుట్టం వచ్చినట్టుంది ... అతడు తెచ్చేవి ఎంతో చులకనగా కనిపిస్తాయి! చెల్లెలిమీద అనురాగం అను, వచ్చినప్పుడల్లా ఉన్నదాంట్లోనే ఏదో ఒకటి తేకుండా రాడు శ్రీనివాసు.

ఒకసారి—నీవు వచ్చి వెళ్లిన మరునాడే శ్రీనివాసు వచ్చాడు...ఆరోజు ఇందిర ప్రవర్తన వాడు జన్మలో మర్చిపోడేమో!

'మీ వదిన పంపిందంటూ' ఓ చీర అవీ ఇచ్చాడు

అవి తీసుకొని ఇందిర లోపలికి వెళ్లి, 'ఈ చీర ఎంత బావుంది...' అంటూ వచ్చింది.

పేపరు చూస్తున్న శ్రీనివాసు చెల్లెలి మురిపాన్ని కళ్లారా చూద్దామని తల ఎత్తాడు!

'హైదరాబాదునుండి తెచ్చాడు, ఇది— చిన్నన్నయ్య...ఈ హారంకూడానూ...'అంది ఇందిర.

శ్రీనివాసు కళ్లల్లో నీళ్లు తిరిగాయి! ఆ నీటితెరల వెనుక ఇందిర అర్థం చేసుకోలేని భావం !

ఆ సాయంత్రమే వెళ్లిపోయాడు శ్రీనివాసు...ఊహించుకో కృష్ణా! కాలం తెచ్చిన మార్పు! అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని డబ్బుతో కొలుస్తుంది!

అర్థమైంది...'ఇందూ! ఎంతమారిపోయావు?' నా మనసు ఆక్రోశిస్తుంది!

బావ మళ్లీ అన్నాడు.

'...అయినా చెల్లెలిమీద మమకారాన్ని చంపుకోలేక వస్తూనే ఉంటాడు—ఊరకే రాక ఏదో తీసుకువస్తూనే ఉంటాడు. ఇవ్వాళ ఇద్దరన్నదమ్ములు కలుసుకొన్నారు. మీ ఇద్దరి అంతస్తుల తరతమ్యాలను మీరిచ్చేవాటితో పోల్చి పక్కింటావిడకి చెప్పకొంది! అదే మీ అన్నయ్య భరించలేకపోయాడు. ఇంకా ఏమి వినవలసి వస్తుందోనని వెళ్లి పోయాడు. అంతే కృష్ణా! ఏ మనిషి అయినా అంతేనేమో. తనను ఇంకొకడి ఎదుట తేలికపరిస్తే భరించలేడు!'

'ఇందిర మనస్సుకు మసిపూసుకొంటుంది' అనుకొన్నాను.

'చీకటి పడింది...ఇంక ఇంటికి వెళ్దాం పద కృష్ణా !' అని సారథి లేచాడు. అతడు బాధపడుతున్నాడు — తన భార్య ఇద్దరన్నయ్యలకు చూపే భేదానికి.

చీకటిని కప్పకొని కృష్ణ పరుగెడుతూంది--ఆ రాత్రికి!

చీకటిని నింపుకొని ఇందిర బ్రతుకుతూంది...ఎంతవరకు!

ఆలోచిస్తున్నాను.

ఇంటికి వచ్చేటప్పటికి పిల్లలు పోట్లాడుకుంటున్నరు,...

'చిన్నమామయ్య తెచ్చిన విమానం, గిరగిరా తిరిగే ఈ బొమ్మ మావి' అని రాఘవ రాజులు.

'అమ్మా! చూడమ్మా! పెద్ద మామయ్య తీసుకువచ్చిన మట్టిబొమ్మలు నాకటు...నాకేం వద్దు...' తల్లితో విజయ ఫిర్యాదు.

'పోనీలేవే...చిన్న మామయ్య వచ్చాక అడుగుదువుగాని' అని ఇందిర.

'ఊహూ! నాకు ఆ గిరగిర తిరిగే బొమ్మే కావాలి...' విజయ పెంకితనం మట్టిబొమ్మలపై చూపించింది...అవి నా కాళ్లదగ్గరికి వచ్చిపడ్డాయి!

'ఒరే రాఘవా, రాజా! దాన్ని ఆడుకోనివ్వండిరా' తల్లి తీర్పు!

'చిన్న మామయ్య...' నన్ను చూసిన విజయ అంది.

ఇందిర కుర్చీలోంచి లేచి వచ్చింది.

'ఏరా అన్నయ్యా! ఇంతసేపు ఎక్కడికి వెళ్లావు...కబుర్లు చెపులా వనుకొంటే అలాగే వెళ్లిపోయావు...' ఇందిర అంటూంది.

ఇంకొకప్పుడైతే చెల్లెలి ఆప్యాయతకు మురిసిపోయేవాడిని. కాని ఇందిర మనుష్యులను ప్రేమించడంలేదు!

'త్వరగా భోజనాలు కానివ్వండి.



6 నెలలు ఉచిత బహుమతి

స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ చీరెలు. సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను రంగులలోను యిబుతువుకు తగినట్లు మావద్ద గలవు. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డిలక్స్-చీరెరు. 11లు; 2 రు. 20లు; 3 కి రు. 28లు; 4కి రు. 36/- రెండు లేక అంతకు పై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (APW-22)
P. B. 1408, Delhi-6.

ప్రత్యేక చికిత్స

Licenced under M. & T. P. Act — Rule (83)

వీర్యస్తంభనము — నరాల బలహీనత పోయి మంచిశక్తి కల్గుటకు పైకి మర్దనకు తైలం 1 సీసా రూ 27/-. సగం ముందుగా పంపాలి.

డా. రత్నం సన్స్, (Estd 1904)
అజంపుర రైల్వే వంతెన వద్ద, New Malakpet,
హైదరాబాద్—36 ఆం ప్ర.

వాయిదాల పద్ధతి పై ట్రాన్సిస్టర్



రు. 260/- విలువగల ప్రపంచ ఖ్యాతి పొందిన "విండ్సర్ హిటచి 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలసరి వాయిదాలపై రు. 25/- వంతున చెల్లించి పొందండి. మిగిలిన ఉచిత గిఫ్టులు, ప్రత్యేకతగల వివరములకు:

Swiss Television Co (APW-55)
P. O. Box 1320, Delhi-6.

రు. 20 కి గడియారం పొందండి

మాచే కొత్తగా కనిపెట్టబడిన స్కీము ద్వారా రు. 147 విలువగల మా రోమర్ పాపులర్ వాచీని రు. 20 లకే పొందండి నేడే మీ ఆర్డరు పంపండి.

Romer Agencies, (AP 15)
Box 1441, DELHI-6.

గ్రహణం

ఏదన్నా ఆడుకొంటూ కబుర్లు చెప్పుకొందాం...' లోపలికి వెళ్ళింది.

విజయ, రాఘవ, రాజులు వాళ్ళ ఫిర్యాదులు చెప్పుకొంటున్నారు!

సారథి నావంక చూసాడు 'అర్థమయిందా' అన్నట్లు.

నా మనస్సు ఓ నిర్ణయానికి వస్తూంది.

* * *

'ఇందిరా !

...ఒక్కసారి మన చిన్ననాటి ముచ్చట్లను గుర్తుచేసుకో ఇందూ! ఆ జ్ఞాపకాలు నిన్ను వెంట తరిమితే నువ్వేస్థితిలో వున్నావో అర్థం చేసుకొంటావు...

మా యిద్దరి చేతులుపట్టుకొని గుడి మెట్లు ఎక్కుతున్నపుడు ఏమనేదానివి... 'శ్రీ అన్నయ్య, కృష్ణ అన్నయ్య! మీ ఇద్దరూ నా రెండు కళ్ళు! ఇద్దర్నీ నా కళ్ళల్లో నింపుకొని లోకాన్ని చూస్తాను...'

ధవళేశ్వరం ఆనకట్టమీద ఆడుకొంటున్నపుడు 'అన్నలూ! మీ ఇద్దరూ గొప్పవాళ్ళు అయితే నాకు చాలదా?' అనేదానివి. చిలిపిగా అన్న ఆ మాటల్లో 'గొప్ప' అనే పదానికి 'డబ్బున్నవాడు' అనే అర్థం చెప్పుకొంటున్నావా, ఇందిరా! అనురాగం, ఆప్యాయత—ఇవి అన్నీ డబ్బు ముందు ఏమీ కావని నేర్చుకొన్నావా ?

అన్నా - చెల్లెళ్ళ మధురానుబంధంతో పెనవేసుకొన్న మా యిద్దరి చేతులు పట్టుకొని పరుగెత్తినదానవు. ఇప్పుడు అన్నయ్యచేతినివదిలేసే మనస్తత్వం ఎందుకు అలవరచుకొన్నావు చెల్లీ! అన్నయ్య నాలాగ డబ్బు కురిపించడు లేదనా? మమతామృతాన్ని కురిపించే అన్నా వదినలను ఎందుకు దూరం చేసుకొంటున్నావు!

మన చిన్ననాటి ఆటపాటలనుచూస్తూ మురిసిపోయిన గోదావరమ్మ, ఇప్పుడేమనుకొంటుందో తెలుసా!—'ఇంతేనా వీళ్ళ అనుబంధం అని.

ఇందూ!

అమ్మ, నాన్నలు పోయాక మనకు చెప్పుకోదగ్గ బంధువులులేరు. నీకు, నేను అన్నయ్య...మాకు నీవు. అంతే! మనం ఒకరికొకరం. మనం అన్నా చెల్లెళ్ళం. ఆ భావమే మనకు ఆనందానుభూతి! ఆ అనుభూతినే తన మనసునిండా నింపుకొని అన్నయ్య మన నింతవాళ్ళని చేసాడు. వాడు పెద్ద ఇంజనీరు కాకపోయినా వాడికి బాధలేదు. నాలోనూ, బావలోనూ తన కోరిక తీర్చుకొన్నాడు!

'మా ముద్దుల చెల్లెలు' అని నీ ఇంటికి వస్తుంటాము.

కాని నీవు ఇద్దరన్నలతో అనుబంధాన్ని వాళ్ళ అంతస్తులతో కొలుస్తున్నావని ఇవ్వాళ అర్థమయింది. ఎంత మారిపోయావు ఇందిరా!

నీ ప్రతి మాటలోనూ వాడిని తేలికపరుస్తున్నావని—అందులోనూ ఇంకో అన్న ఎదుట —వాడు తెలుసుకొని భరించలేక పోయాడు! అందుకే వెళ్ళిపోయాడు. వాడి మనస్సు నలిగిపోతుంది ఇందూ!

నువ్వు ఏ అంతస్తుల అనుబంధాన్ని సృష్టిస్తున్నావో అక్కడికే నీ పిల్లలను తీసుకు వెళ్తున్నావు! వాళ్ళకి చిన్న వయస్సులోనే డబ్బును గౌరవించాలని నేర్పుతున్నావు! అన్నయ్య తెచ్చిన మట్టిబొమ్మలు విసిరికొడితే నువ్వు మాట్లాడక ఊరుకొన్నావు... ఆ సంఘటన అన్నయ్య చూడకుండానే...వెళ్ళిపోవడం మంచిదే అయింది...లేకపోతే వాడెంత బాధపడేవాడో!

అన్నయ్య మనస్సు—వాడింట్లో పూసే ముద్దబంతి పూవులాంటిది!

మట్టిబొమ్మల్లోనైనా, బంగారపు బొమ్మల్లోనైనా మమత నిండినదని తెలుసుకొన్నపుడే మళ్ళీ నీ దగ్గరికి వస్తాను.

మనం ఒకరి కొకరం...మనం అన్నా చెల్లెళ్ళం, ఆ అనుబంధాన్ని తెంపుకొంటావా, ఇందూ!

—కృష్ణ అన్నయ్య.'

మరునాడు రైలు ఎక్కే ముందు ఉత్తరం పోస్టుచేసాను.

* * *

నేను అనుకొంటూనేవున్నాను — మా ఇందిర మనస్సుకు పట్టిన గ్రహణం విడిచిపోతుందని ... అందుకే ఇందిరా, అన్నయ్యలు కలిసి హైదరాబాదు వచ్చినప్పుడు నేను పొందిన ఆనందం ఎంతని చెప్పను? ●